క్లుప్తంగా

అంకితభావంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఆర్డీవో జాన్ ఇర్విన్

పామూరు: మండలంలో ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పూర్తి పారదర్శక ఓటర్ల జాబి కోసం అంకితభావంతో పనిచేయాలని కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ బీఎల్వోలకు సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆవుల సురేష్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఆర్ఐ మల్లికార్జున, పురుషోత్తం రెడ్డి, బి.వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, బీఎల్వోలు పాల్గొన్నారు.

15 లోపు ఇ- క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

హనుమంతునిపాడు: ఈ నెల 15వ తేదీ లోపు సాగున్న పంటల ఇ- క్రాప్ బుకింగ్ నమోదు పూర్తి చేయాలని కనిగిరి వ్యవసాయ శాఖ డివిజన్ ఏడీఏ, వెంకటరమణ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రం భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుల సమావేశం చైర్మన్ జి. వెంకటేశ్వరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఏఓ కేవి రమణ, చైర్మన్ జి. వెంకటేశ్వరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, మద్ది తిరుపతయ్య, వెంకట కాశయ్య, వీఏఏలు, పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యం అవసరం

పామూరు: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి వారు ప్రేమాభిమానాలు చూపించి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని స్థానిక జీహెచ్ఎస్ హెచ్ఎం యం.రామస్వామి అన్నారు. స్థానిక భవిత భవన్‌లో ఐఈఆర్‌టీ రాజారెడ్డి అధ్యతక్షన నిర్వహించిన కార్యక్రమంలో వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. కనిగిరికి చెందిన డాక్టర్ గురుబ్రహ్మం, సుగుణావతమ్మ దంపతులు సమకూర్చిన దుప్పట్లను పంపిణీ చేశారు. హెచ్ఎంలు ఎస్. వరమ్మ, సహజద్ బేగం, ఐఆర్‌పీ రాజారాం, ఎస్ఎస్ సుకవిత, ఫిజియోథెరపిస్ట్ కమల, పలువురు పాల్గొన్నారు.

వైద్యశాలల తనిఖీ

పామూరు: మండల కేంద్రమైన పామూరులోని వైద్యశాలలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. పామూరు అంకాళమ్మవీధి ఎంపీపీఎస్‌లో దాత అబ్దుల్ రషీద్ సమకూర్చిన బుక్స్‌ను విద్యార్థులకు అందజేశారు. అలాగే సీఎస్‌పురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. డాక్టర్ హోమద్యుతి, డాక్టర్ విజయ్‌కుమార్, హరిబాబు, డాక్టర్ గద్దే హేమసుధ, సీహెచ్‌వోలు బ్రహ్మానందం, పెరుగు శ్రీధర్ ఉన్నారు.

22న ప్రత్యేక స్పందన

వెలిగండ్ల: ఈ నెల 22న వెలిగండ్లలో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. స్పందన కార్యక్రమానికి కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు పామూరులో విద్యుత్ నిలిపివేత

పామూరు: మండల కేంద్రమైన పామూరులోని 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ దృష్ట్యా సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో నేడు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జిలాని బాష తెలిపారు.

వైభవంగా లక్ష తులసీదళార్చన

పామూరు: కార్తీకమాసం బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీరమాసమేత వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరమాసమేత వీర వెంకట సత్యనారాయణ స్వామివార్ల మూల విగ్రహమూర్తులకు, ఉత్సవమూర్తులకు రుత్వికులు వేదమంత్రాల నడుమ లక్ష తులసీదళార్చన ఘనంగా నిర్వహించారు. యాదాల వెంకట సాయికిరణ్, శేగు క్రిష్ణయ్య, దేవస్థాన కమిటీ దరిశి కాశేశ్వరరావు, సాల్లేటి శ్రీనివాసులు, గోష్ట దయాసాగర్, కోట నరసింహారావు, పచ్చిపులుసు రాధాక్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

నష్టపరిహారంతో రైతులకు అండ



కనిగిరి: పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్ర వేత్తలు



పీసీపల్లి: రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

సీఎస్‌పురం (పామూరు): మిచాంగ్ తుఫాన్ వల్ల మండలంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం వచ్చేలా వ్యవసాయ సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ఏవో కంచం రాధ, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ పాలకొల్లు వెంకటేశ్వరెడ్డి, అధ్యక్షతన వ్యవసాయ సలహా సంఘ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో పంటనష్టాన్ని ఏవో, వీఏఏలు పూర్తి స్థాయిలో గుర్తించి జిల్లా అధికారులకు పంపాలన్నారు. అదేవిధంగా రైతులు ప్రస్తుతం ఉన్న పంటను ఏవిధంగా కాపాడుకోవాలో వారికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చి రైతులకు దన్నుగా నిలవాలన్నారు. ముందుగా ఎంపీడీవో మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల విధులు, ఆదాయ మార్గాలు, హక్కులు మొదలైన వాటిపై ఈవోపీఆర్డీ అధ్యక్షతన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ జాజుల తిరిపాలు, సర్పంచ్ బొట్లా చిరంజీవి, పీఎస్‌లు, వీఏఏలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని నేకునాంపురంలో మినుము, శనగ, మిరప పంటలను కందుకూరు వ్యవసాయ సబ్‌డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనుసూయ, మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ రైతులతో కలిసి పరిశీలించారు. వ్యవసాయ సంచాలకులు అనసూయ మాట్లాడుతూ పొలాల్లో నీరు నిలవకండా సాధ్యమైనంతవరకు కాలువలు ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపాలని తెలిపారు. పంటలకు ఎకరాకు ఒక కిలో 19:19:19 లేదా 13:0:45 రెండు లేదా మూడు సార్లు వారం రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారి హేమంత్ భరత్‌కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఇ- పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ సహాయకుడు ప్రభు, రైతులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: తుఫాన్‌తో దెబ్బతిన్న వరి, మినుము, బొబ్బర్లు, పొగాకు, మిర్చి పంటలను కనిగిరి డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ వెంకటరమణ శుక్రవారం పరిశీలించారు. హనుమంతునిపాడు, మొరవాపల్లి గ్రామాల్లో సాగున్న వరి, మిర్చి, పొగాకు, మినము, అలసంద తదితర పంటలను పరిశీలించారు. ఖరీఫ్‌లో కనిగిరి వ్యవసాయ డివిజన్ పరిధిలో బోర్ల కింద వరి పంటను 986 హెక్టార్లలో సాగు చేశారని తెలిపారు. మిచాంగ్ తుఫాన్ తాకిడికి పంట కోత కొచ్చిన వరి నెలకు వరిగి పోయిందన్నారు. 175 హెక్టార్లలో పంట దెబ్బతిందని, అలాగే మిర్చి, పొగాకు, పంటలు అక్కడక్కడా దెబ్బతిన్నాయన్నారు. ఏఓ కేవీ రమణ, వీఏఏలు, షేక్ రబ్బాని, షేక్ ఖదీర్ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న మండలంలోని యడవల్లి, చల్లగిరిగిల్ల, పునుగోడు, చాకిరాలలోని పంటలను వ్యవసాయ అధికారులు శుక్రవారం పరిశీలించారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి. వెంకటరెడ్డి, ఎం. శివ, వ్యవసాయ అధికారి పి. జోత్స్నదేవి.. వరి, మినుము, మిరప పైర్లను పరిశీలించారు. రైతులకు తగు సూచనలు, జాగ్రత్తలు తెలిపారు. వీఏఏలు ఎస్‌కే నజ్మా, బీ విక్రమ్, వి భారతి, కె. నవ్యభారతి పాల్గొన్నారు.

పీసీపల్లి: సీఎం వైఎస్ జగన మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బంది తుఫాన్ బాధిత రైతులకు పరామర్శిస్తూ పలు సూచనలు ఇస్తున్నారు. తలకొండపాడులో తుఫాన్‌కు నష్టపోయిన వరి, మిరప పంటలను దర్శి కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు పరిశీలించారు. వరిలో గింజ కట్టుకునే దశలో నేలకొరిగిన పైరును పరిశీలించి కాలిబాట చేసుకొని 5శాతం ఉప్పదావణం పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఏఓ జి. వెంకటస్వామి, ఏఈఓ పుల్లయ్య, వీఏఏ కళ్యాణ్, రైతులున్నారు.



మొరవారిపల్లిలో వర్షానికి నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తు, ఏడీఏ వెంకటరమణ, ఏఓ



వలేటివారిపాలెం: మిరప పంట పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు, రైతులు



సీఎస్‌పురం: వ్యవసాయ సలహాసంఘ సమావేశంలో ఎంపీపీ వెంకటేశ్వర్లు

పట్టణాభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ పులి శాంతి

- మున్సిపాలిటీ అత్యవసర సమావేశంలో చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణాభివృద్ధి కోసం సమష్టి ప్రణాళికతో పని చేద్దామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ అత్యవసర సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎన్టీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో పట్టణంలో మరింత అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు చెప్పారు. పట్టణంలో రూ.56 లక్షలతో జరుగుతున్న దొరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. అవి పూర్తయితే మరో రూ. 1.50 కోట్లు మంజూరు అవుతాయన్నారు. మున్సిపాలిటీల్లో నాలుగు ప్రాంతాల్లో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం రూ. 4 కోట్లతో ఆర్‌డీఎస్ఎస్ స్కీం కింద పనులు జరుగుతున్నాయని తెలిపారు. లో ఓల్టేజీ సమస్య పరిష్కారం కోసం పట్టణానికి రెండు సబ్ స్టేషన్‌లు మంజూరైనట్లు తెలిపారు. అర్బన్ కాలనీలో సబ్‌స్టేషన్‌ను త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తామని చెప్పారు. పట్టణంలోని బొడ్డుచావిడి టు నాజ్ సెంటర్ మధ్యలో ఆగిన రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతం కోసం, చైతన్య స్కూల్ వద్ద రోడ్ల అభివృద్ధికి ఆక్రమణలు సాధ్యమైనంత త్వరగా తొలగించాలని టీపీఓ, కమిషనర్‌లను ఆదేశించారు.

సమావేశంలో సభ్యుల విన్నపాలు

సమావేశంలో సభ్యులు పలు సమస్యలను విన్నవించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్. మాణిక్యరావు మాట్లాడుతూ గత సమావేశంలో తీర్మానించిన రూ. 5లక్షల జంగిల్ క్లియరెన్స్ నిధులు ఏ వార్డుల్లో ఖర్చు చేశారు? ఎక్కడ పనులు జరిగాయో చెప్పాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగడం లేదని, జీజీపీ గ్రాంట్ వర్కులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. స్పందించిన చైర్మన్ తగు సమాధానం ఇవ్వాలని కమిషనర్ డీవీఎస్ నారాయణరావును ఆదేశించారు. దీంతో కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ కొన్ని నిబంధనల కారణంగా రూ. 5 లక్షల జంగిల్ క్లిరెన్స్ పనుల నిధుల వినియోగంచలేదని స్పష్టం చేశారు. సభ్యులు దీనిపై అపోహలు పడవద్దని తెలిపారు. చైర్మన్ అనుమతితో కొన్ని వార్డుల్లో ఇతర గ్రాంట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులకు త్వరలో టెండర్లు పిలిచి రూ. 10 లక్షల పనులు చేపడతామని ఏఈ వివరణ ఇచ్చారు. మరో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మరో కాంప్యాక్ట మిషన్ వాహనం, డస్ట్‌బిన్‌లు అవసరం అవసరం అవుతాయని చెప్పారు. అయితే ఎందుకు కొనుగోలు చేయలేదని గత అజెండాలో పెట్టి కూడా ఎందుకు కొనుగోలు చేయలదేని ప్రశ్నించారు. దీనిపై ఏఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ మిషన్ కొనుగోలుకు సంబంధిన గ్రాంట్, ప్రతిపాదన నిబంధనల్లో మార్పు జరిగినట్లు తెలిపారు. వచ్చే గ్రాంట్‌లో కొనుగోలు చేస్తామని చెప్పారు. కౌన్సిలర్లు పోతిరెడ్డి రాజారెడ్డి, పసుపులేటి దీప, శ్రీరాం సతీష్, దేవకి సత్యావతి మాట్లాడుతూ 12వ వార్డులో బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనుల చేపట్టాలని, రోడ్లు అభివృద్ధి, విద్యుత్ దీపాల ఏర్పాటు, జీజీపీ గ్రాంట్ అభివృద్ధి పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేయాలని కోరారు. మున్సిపల్ ఖజానాలో ఎంత నిధులు మిగులు ఉన్నాయో సభ్యులకు వివరించాలని, అజెండా తయారీలో సభ్యుల ప్రమేయం ఎందుకు ఉండటం లేదని 12వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ సతీష్ ప్రశ్నించారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యం



క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ నారాయణరావు, వైస్ చైర్మన్లు



సీఎస్‌పురంలో క్రికెట్ కిట్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఈవోపీఆర్‌డీ

కనిగిరి రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి ఆడుదాం ఆంధ్ర కిట్లను చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకాలతో పాటు, సర్టిఫికెట్లు, మెమోంటోలు, నగదు బహుమతి అందిస్తామని వివరించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, టి. సుజాత, వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు శ్రీ రాం సతీష్, దేవకి రాజీవ్, పోతిరెడ్డి రాజ, దేవరాజ్, పులి విజయలక్ష్మి, పసుపులేటి దీప, షఫీ జాస్మిన్, కరీమున్నీసా, పెన్నా నాగమ్మ, చోప్పరపు మాధవి, సాహెరా బాను, దేవకి సత్యావతి, ఎస్‌కే ఖాజా, అబ్రహం లింకన్, ఆర్ఐ ప్రదీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్న కేశవులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రలో సత్తా చాటాలి

సీఎస్‌పురం (పామూరు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఈవోపీఆర్‌డీ కె.సుందరరామయ్య అధ్యక్షతన జరిగిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడల పరికరాలను పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థుల్లో క్రీడా సత్తాను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోకూడా రాణించాలని తెలిపారు. బోయమడుగుల సర్పంచ్ బొట్లా చిరంజీవి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, మండలంలోని సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగసముద్రం: సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రాకు రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని ఆడుదాం ఆంధ్రా ప్రత్యేక అధికారి, డీఈఓ గంగాభవాని చెప్పారు. గురువారం మండలంలోని లింగసముద్రం, పెంట్రాల, యర్రారెడ్డిపాలెం సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రాకు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 13 వరకు సచివాలయాల్లో ఆసక్తి ఉన్నవారు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈనెల 15 నుంచి ఆటలపోటీలు ప్రారంభమవుతాయన్నారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాల్లో తలపడవచ్చని చెప్పారు. ఎంఈఓ రవికుమార్, ఎంపీడీఓ శేషుబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



లింగసముద్రంలో రిజిస్ట్రేషన్లను పరిశీలిస్తున్న డీఈఓ గంగాభవాని

కాలేజీ ఆర్చ్ ప్రారంభం



ఆర్చ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: దాతల సహకారంతో పట్టణంలోని టీఆర్ఆర్ జూనియర్ కాలేజీ ముఖద్వారం వద్ద నిర్మించిన ఆర్చ్‌ని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. దాతలు, ఆదిత్య రెస్టారెంట్ అధినేతలు మద్రిపూడి శ్రీనివాసులు, ప్రసాద్‌లను అభినందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు మాట్లాడుతూ దాదాపు 500 మంది విద్యార్థులు ప్రస్తుతం కాలేజీలో ఉన్నారని చెప్పారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ల్యాబ్‌లు అవసరం ఉందన్నారు. నాడు-నేడు ఫేజ్-3 కింది వీటిని మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నాడు-నేడు నిధులతో కాలేజీ చుట్టూ ప్రహరీ నిర్మించడంతో పాటు, కాలేజీ మౌలిక వసతులు కల్పించామని చెప్పారు.

కాలేజీ అభివృద్ధికి అనేక మంది దాతలు ముందుకు వచ్చి సాయం అందించారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఆర్ కాలేజీ అనేది ఎంతో ఘన చరిత్ర, పురాతన కాలేజీ అని కొనియాడారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెంది ప్రస్తుతం 90 శాతం మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. కాలేజీ పీడీ సుబ్బారావు మినీ ఆడిటోరియం, బాస్కెట్ బాల్ కోర్టును నిర్మించారని, అనేక మంది కాలేజీ సిబ్బంది వసతులు కల్పించడంలో తమ సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. విద్యార్థుల సంఖ్య పెంచడంలో కృషి చేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో కాలేజీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి, నాయకులు వసంతరావు, సూరం వేణుగోపాల్‌రెడ్డి, గణేశం గంగిరెడ్డి, వెంకటరెడ్డి, కొడాలి కోటేశ్వరరావు, అప్పబోయిన రాజేష్, మురారిశెట్టి శ్రీకాంత్, ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల అధినేత ఉన్నం భాస్కరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

- సుగుణమ్మ

జరుగుమల్లి: బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని, లింగ ఆధారిత హింసను చేయరాదని హ్యూమన్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ సుగుణమ్మ తెలిపారు. మండల పరిధిలోని పాలేటిపాడులో బాల్య వివాహాలు, జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, డ్వాక్రా మహిళలతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మహిళలపై ఏ రకమైన హింసనైనా వ్యతిరేకిస్తామని, సమస్యల నుంచి ప్రతి ఒక్కరినీ రక్షిస్తామని, వారిని గౌరవంగా ఉంచుతామని మహిళలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యనిర్వాహక సహాయకులు కె.కీర్తి, ఈ.ఉషారాణి, కె.రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



పాలేటిపాడులో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

ముగిసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

హనుమంతునిపాడు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై నిర్వహిస్తున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర శుక్రవారంతో ముగిసింది. ఎంపీడీఓ కె. లలిత, సర్పంచ్ కత్తి రాజారావు బహుమతులు అందజేశారు. గాయం బలరామిరెడ్డి, ఏఓ గోపి క్రిష్ణ, రమణయ్య పాల్గొన్నారు.

ఉపయోగపడే పనులను గుర్తించండి

కందుకూరు రూరల్: రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించాలని సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అన్నారు. కొండికందుకూరులో ఉపాధి పథకం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్లానింగ్ ప్రాసెస్ ఫైనల్ గ్రామ సభను నిర్వహించారు. ఏపీఓ సుజాత, ఎంపీటీసీ మొండా ఝాన్సీ, టీఏ, ఎఫ్ఏ, సచివాలయ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

పేదల కోసం ప్రభుత్వ పథకాలు

పామూరు: మండలంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేందుకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈవోపీఆర్డీ కేఎల్ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. బోడవాడ సచివాలయం పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఎంపీటీసీ నవరం రత్తమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఖాదర్‌బాషా, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, గోవిందయ్య, తాళ్ల నాగేశ్వరరెడ్డి, తుమ్మా పిచ్చిరెడ్డి గోవిందు కొండారెడ్డి, సచివాలయ కన్వీనర్ దొడ్డా నాగభూషణం, ఎలికా అచ్చయ్య, బాసు మాలకొండా రెడ్డి, కందుల మాలకొండా రెడ్డి, సుబ్బా రెడ్డి, తాతి రెడ్డి రాజశేఖర్, చింతలపూడి గురుస్వామి, దొడ్డా చెంచయ్య, యం. మాల్యాద్రి, దేవయ్య, వై.మాలకొండయ్య, సైకం రామసుబ్బారెడ్డి, శ్రీరాం శ్రీను, జడ చిట్టిబాబు, యాకోబు, ఇస్రాయేలు పాల్గొన్నారు.



బోడవాడలో బోర్డు ఆవిష్కరిస్తున్న ఈవోఆర్డీ, నాయకులు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు చెప్పారు. మండలంలోని అన్నెబోయినపల్లె వద్ద ఉన్న మన్నేరు నుంచి గురువారం తెల్లవారు జామున ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్ళి ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ను వెంబడించి పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చుకోవాలి

జరుగుమల్లి: పంచాయతీ పరిధిలో ఉన్న వనరులతో ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.రామకృష్ణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీలో రాబడి పరిపాలనా విధానాలపై అన్ని గ్రేడ్ల పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ ఉన్న కుళాయి కనెక్షన్‌ను, ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్లను కచ్చితంగా జియో ట్యాగింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ పరిధిలోని నీటి కుంటలను జిల్లా అధికారి అనుమతితో బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వాలని చెప్పారు. పంచాయతీ భూముల్లో ఉన్న చిల్లచెట్లను వేలంలో విక్రయించి నిధులు సమకూర్చుకోవాలన్నారు. కొత్తగా నిర్మించుకునే ఇళ్లకు రుసుం చెల్లించిన తర్వాత బిల్డింగ్ ప్లాన్ అప్రూవ్ చేయాలని ఈఓఆర్డీ ఎం.అంజలీదేవి సూచించారు. సెల్ టవర్ల నుంచి పన్ను వసూలు చేయాలని చెప్పారు. శిక్షణలో గృహ నిర్మాణ శాఖ ఏఈ అవినాష్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్‌టెంట్లు పాల్గొన్నారు.

16న సర్వసభ్య సమావేశం

మద్రిపూడి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 16న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు వాకా వెంకటరెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికతో సమావేశానికి రావాలని సూచించారు.

దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయం

కనిగిరి రూరల్: దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక భవిత కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐఈఆర్‌పీలు సైమన్, గోపాల కృష్ణ, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళి కృష్ణ, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. దాతలు మేకల తిరుపతయ్య, మేకల సౌజన్య, జశ్వంత్, రాజమ్మ, మేరి, శేఖర్, కాశయ్య, స్వామి, సీఆర్‌పీలు అక్బర్, కె. ప్రతాప్‌లు దివ్యాంగ విద్యార్థులకు అదించిన దుప్పట్లు, టిఫెన్ బాక్సులు, భోజనాలు, పండ్లు పంపిణీ చేశారు. జి. అబ్రహం లింకన్, ఎంఈఓలు డీవీ ప్రసాద్, ఉడుముల నారాయణరెడ్డి పాల్గొన్నారు.